# జోగులాంబ గద్వాల జిల్లా దశాబ్ది సాహిత్యం (2014- 2024) - పద్య కవిత్వం (ప్రత్యేక వ్యాసం)

**వ్యాసకర్త:**
**1. ఎస్ శంకర్, రీసెర్చ్ స్కాలర్** BESTIU, **ఆంధ్రప్రదేశ్.**
**లెక్చరర్ ఇన్ తెలుగు, ఎం. ఏ. ఎల్. డి. ప్రభుత్వ డిగ్రీ కళాశాల గద్వాల. జోగులాంబ గద్వాల జిల్లా - 509125, తెలంగాణ రాష్ట్రం.**
**ఈమెయిల్:**-sapareshankar@gmail.com.
**పర్యవేక్షకులు:**
**2. డాక్టర్ ఎం. దేవేంద్ర, రీసెర్చ్ సూపర్వైజర్,**OU & BESTIU,
**అసిస్టెంట్ ప్రొఫెసర్, డిపార్ట్మెంట్ ఆఫ్ తెలుగు.**
**చాకలి ఐలమ్మ మహిళా విశ్వవిద్యాలయం, కోఠి, హైదరాబాద్.**

**ఉపోద్ఘాతం:**

*ప్రాచీన కాలము నుంచి తెలుగు సాహిత్యంలో పద్య ప్రక్రియనే ప్రధానంగా పోషింపబడింది. ప్రాచీన కవి పండితులు పద్య ప్రక్రియను ఆదరించి పోషించారు. గద్వాల సంస్థానంలో కొటికలపూడి వీర రాఘవ కవి, బోయినపల్లి కుమార వెంకటరాయలు, కానాదం పెద్దన సోమయాజి, గార్గేయపురం సుబ్బశాస్త్రి, బోరవెల్లి శేషయామాత్యుడు, చింతలపల్లి ఛాయాపతి, గొట్టుముక్కల విశ్వనాథ శాస్త్రి, గాడేపల్లి వీర రాఘవ శాస్త్రి, ఆదిపూడి సోదరులు, ఈ సంస్థాన సాహిత్య సేవను సుసంపన్నం చేశారు. సంస్థాన కాలంలోనే కాక సంస్థాన అనంతర కాలంలో కూడా పద్య కావ్యాలు, ఖండకావ్యాలు, శతకాలు ఎన్నో వెలువడినాయి.*

*జోగులాంబ గద్వాల జిల్లాలో గద్వాల, అలంపూరు, బోరవెల్లి, సంస్థానాలు సాహిత్య సేవలో తలమానికమైనవి. విద్యుత్ గద్వాల గా పేరు పొందిన గద్వాల సంస్థానం తెలుగు సాహిత్య చరిత్రలో ఎనలేని కీర్తి ప్రతిష్టలను అందుకున్నది. ఈ సంస్థానంలో సత్కారం పొందడమే ఎంతో గౌరవంగా భావించేవారు. కవి గాయకులు ఎందరో ఈ సంస్థానంలో తమ ప్రతిభను ప్రదర్శించి పండిత సత్కారాన్ని అందుకోవాలని ఉవ్విళ్ళూరేవారు. ఆ అభిలాష తోని ఈ సంస్థానాన్ని సందర్శించేవారు. ఇక్కడి పాలకులు కవి పండితులను పోషించి, సాహిత్య అభివృద్ధికి పాటుపడినారు. కాశీ నుంచి సైతం పండితులు ఇక్కడికి విచ్చేసి ఇక్కడ శాస్త్ర చర్చల్లో పాల్గొనేవారు. మాఘ, కార్తీక మాసాల్లో ఎంతో వైభవంగా సాహితీ, పాండిత్య కార్యక్రమాలను నిర్వహించి ఇక్కడికి విచ్చేసిన కవి, గాయక, కళాకారులను, పండితులను సముచిత రీతిన సత్కరించేవారు.*

**Key words:** శతక సాహిత్యము, వేంకటేశ ద్విశతి: ఊర ఈశ్వర్ రెడ్డి, సుందర రామ శతకము - మేడిచర్ల హరినాథభూషణం, హనుమచ్ఛతకము - తురిమెళ్ళ రాధాకృష్ణమూర్తి, సోమనాద్రి శతకము - వారణాసి వెంకటరాములు, ముక్తిపథం (జీవ శతకం) - ఊర ఈశ్వర్ రెడ్డి, కవితా సుధా లహరి:, (ఖండ కావ్య సంపుటి)

**ఆధునిక సాహిత్యం:-**

*ఆధునిక కాలంలో కూడా మధ్య ప్రక్రియలో విశేష రచనలు చేసిన వారు గద్వాల ప్రాంతానికి సంబంధించిన రచయితలు కోకొల్లలుగా కనిపిస్తారు. అందులో సురవరం ప్రతాపరెడ్డి, గడియారం రామకృష్ణ శర్మ, దుంపల రామిరెడ్డి, కేశవ పంతులు నరసింహ శాస్త్రి, కేశవ పంతుల నారాయణ శాస్త్రి, మొదలైన వారిని పేర్కొనవచ్చు. అలాగే సమకాలీన కవుల్లో డాక్టర్ ఎస్ ఎం మహమ్మద్ హుస్సేన్,*

తురిమెళ్ళ రాధాకృష్ణమూర్తి, ఊర ఈశ్వర్ రెడ్డి, వారణాసి నాగేశ్వరరావు చారి, రమణాచార్యులు, ఏ మేడిచర్ల హరినాగ భూషణం, నాయుడు గారి జయన్న, అంబటి భాను ప్రకాష్, భూచంద్ర, మొదలైన వారు పద్య సాహిత్యంలో విశేషమైన రచనలను చేస్తూ, పద్య సాహిత్యాన్ని సుసంపన్నం చేస్తున్న గద్వాల సాహితీ వరుసలో ముందంజలో ఉండడం హరించదగిన విషయం.

**పద్య సాహిత్య వైభవం:-**

*గద్వాల సంస్థ సాహితీ వైభవానికి ఉన్న ప్రత్యేకత ఏమిటంటే ఇక్కడ ఎంతోమంది అవధానులు, అవధాన సరస్వతులు, పండితులు, శాస్త్ర కోవిదులు, కవులు, గాయకులు లెక్కకు మిక్కిలిగా ఉద్భవించినారు. అందులో సందేహం లేదు. వివిధ సంస్థానా ధీశుల ఏలుబడిలో సాహిత్యం ఒక వైభవానికి నోచుకున్నది. కాలం మారుతున్న కొద్ది, మనుషులతో పాటు సాహిత్యంలో కూడా పెను మార్పులు వచ్చినాయి. ఈ నేపథ్యంలో గద్వాల సంస్థాన వైభవం కూడా క్రమక్రమంగా క్షీణదశకు వచ్చింది. అయినా ఈ మట్టిలోని సాహితీ పరిమళం, ఇక్కడి అనువణువులో ఉన్న సహజ పాండితి పరిమళం, సాహితీ పిపాస ఉన్న వారిని ఏమాత్రం కూడా వదిలిపెట్టకుండా, వారిని కవులుగానో, లేక గాయకులుగానో తీర్చిదిద్దింది అనడంలో ఇంత మాత్రమూ అనుమానం లేదు.*

*ఈ నేపథ్యంలో దశాబ్ది సాహిత్యాన్ని గమనించినట్లయితే 2014 మొదలుకొని 2024 కాలం వరకు 10 సంవత్సరాల కాలం పాటు* ***అద్భుతమైన పద్య సాహిత్యం వచ్చింది. శతకములు:*** *2014లో శ్రీ ఊర ఈశ్వర్ రెడ్డి గారు రచించిన వెంకటేశ్వర ద్విశతి. 2015 సంవత్సరంలో వారణాసి విశ్వబ్రహ్మ నాగేశ్వరాచార్యులు రచించిన మొల్దకల్లుపుర శ్రీ తిమ్మప్ప శతకము. 2016 లో సుందర రామ శతకము - మేడిచర్ల హరినాగభూషణం. 2017 సంవత్సరంలో శ్రీ మొల్దకల్ రాయుని శతకం - విశ్వబ్రహ్మ నాగేశ్వరాచార్యులు. హనుమచ్ఛతకము - తురిమెళ్ళ రాధాకృష్ణమూర్తి. 2019 సంవత్సరం లో శ్రీ జోగులాంబ దేవి శతకం - వారణాసి నాగేశ్వరాచార్యులు. 2021లో చెన్నకేశవ శతకము - ఊర ఈశ్వర్ రెడ్డి. ముక్తి పదం జీవ శతకం - ఒరేయ్ ఈశ్వర్ రెడ్డి. 2022లో శ్రీ మొల్దకంటయ్య శతకము - విశ్వబ్రాహ్మ నాగేశ్వరాచార్యులు. 2023లో సోమనాద్రి శతకం, శ్రీ జమ్ములమ్మ శతకం - వారణాసి వెంకట్ రాములు.*

**సమస్య పురాణములు:** *2021లో శంకరాభరణం వారి సమస్య పూరణములు, ఇది ఊర ఈశ్వర్ రెడ్డి సంపాదకత్వంలో వెలువడింది. 2022లో సమస్య పూరణములు పంచశతి - తురిమెళ్ళ రాధాకృష్ణమూర్తి. 2017లో శత సమస్య పూరణములు. 2022లో గద్వాల సంస్థానం "విద్యుత్ కవుల మధ్య రత్నాలు" (చాటు పద్యాదులు) - శ్రీ వైద్యం వెంకటేశ్వర ఆచార్యుల సంపాదకత్వంలో వెలువడింది. 2020లో శంకరాభరణం వారి శార్వరి నామ సంవత్సర ఉగాది కవి సమ్మేళనం వెలువడింది. ఇది శ్రీ కంది శంకరయ్య గారి సంపాదకత్వంలో వెలువడింది. 2019లో జోగులాంబ గద్వాల జిల్లా "ద్వాదశ పుణ్యక్షేత్రాలు" (పద్య సంకలనం) - ఇది అంబటి భాను ప్రకాష్, మేడిచర్ల హరినాగ భూషణం గారల సంపాదకత్వంలో వెలువడింది. 2022లో "కవితా సుధా లహరి" ఖండ కావ్య సంపుటి - తురిమెళ్ళ రాధాకృష్ణమూర్తి. 2021లో "కవితా లహరి" - శ్రీ ఊర ఈశ్వర్ రెడ్డి గారలచే విలువైన పద్య సాహితీ సంపద గద్వాల సంస్థాన వైభవంతో పాటు, ఇక్కడి క్షేత్ర మహాత్యాలను తెలియజేస్తుంది.*

**శతక సాహిత్యము:**

**1.వేంకటేశ భ్యశతి: ఊర ఈశ్వర్ రెడ్డి:** *ఈ కవి కృషీవలునికి ప్రాచీన శతక వాంగ్మయము, భారత భాగవతాది పురాణ పట్టణము ఈ గ్రంథ రచనకు ఉపకరించింది అనుటలో ఏమాత్రం సందేహం లేదు. ప్రాచీన ఆంధ్ర కవులు కావ్యమును సప్త సంతానములలో ఒకటిగా అభిప్రాయపడినారు. "సప్త సంతానములలో ప్రశస్థిగాంచి ఖిలముగానుండునది ధాత్రి కృత్తియ" కావున కృతి రచింపుము - పెద్దనార్య! అని శ్రీకృష్ణదేవరాయలు అల్లసాని పెద్దలను ఆజ్ఞాపించుటలో కావ్యానికి గల ప్రాధాన్యత మనకు అర్ధమవుతుంది. పట్టాభిరామ కవి తన గువ్వల చెన్న శతకంలో*

***గుడి కూలును, నుయి పూడును***

***వడి నీళ్లన్ జెరువు తెగును, వనమును ఖిలమౌ***

***చెడనిది పద్యం బొకటియె***

***కుడి ఎడమల కీర్తిగన్న గువ్వల చెన్నా!!*** *అని చెప్పారు.*

**2.సుందర రామ శతకము – మేడిచర్ల హరినాధభూషణం:** *శ్రీ తిరుపతి వెంకట కవులను మురిపించిన పండిత వరేణ్యులు నివసించిన గద్వాల నివాసి అయిన ఈ కవి పద్యములను కురిపించేదను అని చెప్పుటలో ఆయనకున్న ఆత్మవిశ్వాసం, మధ్య రచనలో గల సాధికారత వ్యక్తం అవుతున్నది. 102 వ పద్యంలో మడి దున్నేడి రైతు బ్రతుకు ఫలమిమ్మని కోరడంలో కవిగా తనకు గల సామాజిక బాధ్యతను విస్మరించని ఆయన ఔన్నత్యం వ్యక్తమవుతున్నది.*

**3.హనుమచ్ఛతకము – తురిమెళ్ళ రాధాకృష్ణమూర్తి:**

*శ్రీ తురిమెళ్ళ రాధాకృష్ణమూర్తి గారు సహజ కవి. శ్రీమతి హనుమత్ కారుణ్య కటాక్ష లబ్ద కవిత విన్యాసము కలవారు. వీరు ఆంధ్ర పండితులుగా ఉద్యోగమును నిర్వర్తించి కవితా రచన పట్ల పట్టును సంపాదించుకున్నారు. తెలుగు పండితులందరూ కవులు కాలేరు కదా! ఇది పురాకృతసుకృతం. ప్రతిభా సంపన్నము. శ్రీ హనుమత్ స్వామిని ప్రార్థించుచు "సన్మతి నీయవే దేవా! మన్ననమున నిలిచి ఉండి మంగళ చరణా!! అని తన అభిమతాన్ని కోరినారు. దానితో మృ తి ఇచ్చే కొలువు సంపాదించుకోవాలి అని యువతకు కర్తవ్యం నిర్దేశము చేస్తూ లోకం పోకడలను స్పృశించిన తురిమిల్లె వారి రచనలు ఆద్యంతము అందరిని ఆకట్టుకునే విధంగా ఉంటాయి.*

**4. సోమనాద్రి శతకము – వారణాసి వెంకటరాములు:** *బ్రహ్మశ్రీ వారణాసి నాగేశ్వరాచార్యులు సోమనాద్రి శతకాన్ని రచించి సాహితీ లోకం ముందు ఉంచారు. సోమనాద్రి గద్వాల మట్టి కోటను నిర్మింపజేసి, వీరులైన సైన్యాన్ని సమకూర్చుకొని నాటి నవాబుల నిరంకుశ పరిపాలనను ఎదిరించి, శత్రువులకు సింహ స్వప్నమై నిలిచిన పరాక్రమశాలి. అట్టి మహావీరుడైన సోమనాద్రిని గూర్చి శతకాన్ని వ్రాయుట ఇతరుల గొప్పతనమును మెచ్చుకొనుట అనేవి సంకేతం. ఈ శతకాన్ని వీరు సోమనాద్రి యొక్క ధైర్య సాహసాలను, ప్రజా రంజక పాలనను, దండ నీతిని, కరుణాదృష్టిని మొదలైన విషయాలను చెబుతాయి. మచ్చుకు:* ***మట్టి కోట గట్టి మాణిక్య మట్లుగా – మహిని ఏలినావు మాన్యుడనగ – పేరు మోసినావు వీరాగ్రణివనంగ – భీమ! కథన ధీర! సోమనాద్రి!!***

**5. ముక్తిపతం (జీవ శతకం) - ఊర ఈశ్వర్ రెడ్డి:** *మనసును త్రిగుణాలకు శూన్యం అగునట్లు చేసి శుద్ధసత్వమయం గావించి, ఆత్మ యందు నిలిపి, జ్ఞాన వాక్కులను వినడానికి, స్థిరుడవ్వుకమ్ము అని భావం. జ్ఞానం పొందడానికి ఇది అర్హత. జ్ఞానం అంటే ఇక్కడ బ్రహ్మజ్ఞానం అని అర్థం చేసుకోవాలి. ఇలాంటిది కాబట్టి దీనికి ముక్తి పథం అని కృతికర్త శ్రీ ఊర ఈశ్వర రెడ్డి గారు పేర్కొన్నారు.*

***గుణముల నవరోధంబును***

***గణుతింపగ వాని దాట గణమగు నీదౌ***

***నణువైన సూక్ష్మ రూపము***

***ఘనమై బ్రహ్మాండమెల్ల గనదగు జీవా!!***

*శతక సాహిత్య పరిమళాలను పంచుతూ పైన పేర్కొన్న రచయితలే కాక ఇంకా అనేక మంది రచయితలు పెద్ద సాహిత్యాన్ని సుసంపన్నం చేసే విధంగా వారి రచనల ద్వారా పేర్కొనడం జరిగింది. శతకాన్ని పరమ ప్రామాణికంగా రాయడం దానికి తగిన ఛందస్సును, వ్యాకరణాన్ని జోడించి పద సముదాయాన్ని పొందికగా పేర్చడం వల్ల చక్కటి పద్య రూపం సంతరించుకుంటుంది. ఇలా పద్య సాహిత్యంలో తగిన పరిశ్రమ చేసిన రచయితలు ఇంకా ఎంతోమంది ఉన్నారు.*

**సమస్య పురాణ సాహిత్యం:**

*సమస్య పూరణములు అనేది తెలుగు పద్య సాహిత్యంలో ఒక వినూతన ప్రక్రియ. ఈ ప్రక్రియలో తెలంగాణ, తెలంగాణేతర ప్రాంతాల నుండి అనేకమంది కవులు సమస్య పూరణములను రచించారు. ఇందులో గద్వాల సంస్థాన సాహిత్యాన్ని కొనియాడినప్పుడు శ్రీ ఊర ఈశ్వర్ రెడ్డి, తురిమెళ్ళ రాధాకృష్ణమూర్తి వంటి లబ్ధ ప్రతిష్టులైన సాహితీవేత్తల నుండి చక్కటి సమస్య పూరణ కావ్యాలు వెలువడినాయి.*

**సమస్య పూరణము - పంచశతి:** *ఇందులో కొన్ని పూరణములను గమనించినట్లయితే...*

***బారనంగ మురిసె బాపనయ్య!*** *మద్యపాన ప్రియులు ఒకచోట కూర్చుని మద్యము త్రాగే స్థలాన్ని బారు అంటారు కదా! ఈ సమస్యలో విశేషం ఏమిటంటే బారు అనగానే బ్రాహ్మణుడు మురిసిపోయాడట. కవి గారు దీన్ని ఎలా పూరించాడో చూడండి.... బ్రాహ్మణుడు భోజన ప్రియుడు కాబట్టి ఒక పెళ్లిలో పెట్టిన విందు భోజనము వర్ణించి చక్కగా పూరణ చేశారు.*

***ఆ,,వె,, బందులింట్ల పెండ్లి వైభవంబుగ సాగె***

***విందు భోజనంబు ప్రియము గొలిపె***

***కంది చెట్ని, మునగ కాడల తోడి సాం***

***"బారనంగ మురిసె బాపనయ్య!!"*****.......(22)** *ఇలాంటి చమత్కార సంబంధమైన పూరణలు ఈ పంచాయతీ కావ్యంలో ఉన్నాయి. ఇది సుప్రసిద్ధ రచయిత శ్రీ తురిమెళ్ళ రాధాకృష్ణమూర్తి గారి సమస్య పూరణ పాండిత్యానికి నిదర్శనం.*

**శంకరాభరణం సమస్య పూరణము:** సమస్య: "రమ్మను గ్రోలినపుడె ముని రాజన నొప్పున్" ఈ సమస్యను సుప్రసిద్ధ రచయిత ఊర ఈశ్వర్ రెడ్డి గారు పూరించిన విధానం చూస్తే కనుక వారి సాహిత్యానికి పరాకాష్టగా నిలుస్తుంది.

**కం,, ఇమ్మహి ప్రాపంచిక విష**

**యమ్ములపై భ్రాంతివీడి యానందముతో**

**నిమ్ముగ రామామృత,సా**

**"రమ్మను గ్రోలినపుడె ముని రాజనమొప్పున్"**

**పద్య సంకలన సాహిత్యం:-**

లబ్ధ ప్రతిష్ఠులైన రచయితలు వారి వారి స్వీయ రచనలను వెలువరించడమే కాకుండా, సంపుటాలతో పాటు పద్య సంకలనాలు కూడా వెలువడినాయి. అందులో శంకరాభరణం వారి ఉగాది కవి సమ్మేళనానికి సంబంధించిన సంకలనం ఒకటి అయితే, జోగులాంబ గద్వాల జిల్లా ద్వాదశ పుణ్యక్షేత్రాలు శీర్షికన మహత్తరమైన పద్య సంకలనం వెలువడింది. ఇందులో జోగులాంబ పుణ్యక్షేత్రంలో వెలసినటువంటి 12 క్షేత్రాల మహాత్మ్యాన్ని మొత్తం 12 మంది రచయితలు వారి వారి పద్యాలను స్తుతి చేసి దేవీ దేవతలకు కవిత నీరాజనమును అర్పించడం జరిగింది. అందులో మచ్చుకు.....

**ఆంజనేయస్వామి - బీచుపల్లి: బోడ శంకర్....**

**కం,, వినుమిదె భయము నొసగడు**

**గని నంతనె జయములిచ్చు ఘన దేవుడగున్**

**హనుమను నాశ్రిత వరదుని**

**గని మ్రొక్కుడు బీచుపల్లి గ్రామమునందున్!!**

**శ్రీకృష్ణ భగవానుడు - వేణిసోంపురం : ఊర ఈశ్వర రెడ్డి.**

**కం,, ఇల వేణీ సోంపురమున**

**నెల వైకుంఠమును వీడి,యజ్ఞానంబున్**

**తొలగించి,మమ్ము బ్రోవగ**

**కొలువైతివి నీవు వేణుగోపాలుడవై!!....**

**శ్రీ ఆంజనేయ స్వామి - చింతలరేవుల: పూదత్తు భాస్కర్.**

**ఆ,వె, చింతరేవులందు చిద్విలాసముతోడ**

**వెలసియున్న భక్త వత్సలుండు**

**కోరినంత వేగ కోర్కెలు తీర్చెడి**

**రామదూత మాకు రక్ష రక్ష!!**

**కవితా సుధా లహరి: ——-- (ఖండ కావ్య సంపుటి)**

*శ్రీయుతులు తురిమెళ్ళ రాధాకృష్ణమూర్తి గారి కలం నుంచి జాలువారిన పద్య ఖండకావ్య సంపుటియే ఈ "కవితా సుధా లహరి". మొత్తం 63 ఖండికలతో కూడిన ఈ పుస్తకం మధ్య సాహిత్యానికి పరాకాష్టగా నిలుస్తుంది. మహనీయుల స్మరణలతో పాటు తెలుగు సంస్కృతి వైభవం, నదీనదాల గొప్పతనం, ప్రకృతి వర్ణన వంటి అనేక అంశాల పైన ఇందులో పద్యాలు కొనసాగడం అభినందనీయం*

*వీరి కవితా సుధా లహరి పాఠకుల మదిలో అమృత బిందువులను గ్రోలిన అనుభూతిని కలిగిస్తుంది. వీరి శైలి విలక్షణమైనది. విశేషమైనది. విశిష్టమైనది. వీరి పదప్రయోగాలలో పరిపక్వత తొణిసలాడుతున్నది. వీరి వర్ణనలు, మధురమైన ఉపమానాలు పాఠకుల మనసులలో స్థిరంగా తిష్ట వేస్తున్నాయి. వీరి భావజాలంలో నిండుదనం, పాఠకులను పరవశింపజేస్తున్నది. ఆహా! పద్యం అంటే ఇలా ఉండాలి. అనే తృప్తిని కలిగిస్తున్నది. ఆట వెలదులు, తేటగీతులు కూడా అపురూపమైన లయతో అసమానమైన పదజాలంతో అలరారుతున్నాయి. వీరి భావ ఔన్నత్యం, పదగాంభీర్యం, సాహితీ సౌరబాలను వెదజల్లుతున్నాయి. నేటి కాలపు కవులకు మార్గదర్శకమవుతున్నాయి.*

*అమ్మ ఔన్నత్యం గురించి.... ఈ సంపుటిలో తురిమెళ్ళ వారు రచించిన పద్యాన్ని చూసినట్లయితే....,*

***పేదరికంబున నున్నను***
***నాదరమున నన్నమిడిత నతిథులకెల్లన్***
***జీదర జెందక బంధుల***
***నాదరముగ జూచితమ్మ యాత్మీయతతోన్!!....*** *అమ్మను ఇంత రమనీయంగా సభక్తి కంగా వర్ణించడం కేవలం కొందరు కవులకు మాత్రమే చెల్లుతుంది.*

*ఈ విధంగా గద్వాల సంస్థాన దశాబ్ది మధ్య సాహిత్యాన్ని ఎన్ని విధాలుగా పొగిడిన తక్కువే. పద్యం పదికాలాలపాటు నిలిచి ఉంటుంది అనే మాటకు రుజువు చేయబడిన పద్యాలు, పద్య సంకలనాలు, కండకావ్యాలు, శతకాలు ఇలా ఒకటి ఏమిటి ఎన్నో ఎన్నెన్నో. ఒకప్పుడు ఎవరికీ అర్థం కాకుండా రాస్తే అది గొప్ప పద్యం. కానీ దశాబ్దపు గద్వాల సంస్థాన పద్య సాహిత్య వైభవాన్ని పరికించి చూసినట్లయితే హృద్యమైనా, భావ పూరితమైన పద్యాలు ఎన్నో ఎన్నెన్నో రాసులుగా వచ్చాయి. అవి వాసిలో నిలిచేవి కూడా. ఈ పద్య సాహిత్య వైభవం ద్వారా ఒకనాటి గద్వాల సంస్థానపు రాజవైభవం, సాహితీ వైభవం, కవి పండితుల ధిషణ, ఒకటి కాదు ఎన్నో భావజాలాలు బయటకు ప్రస్ఫుటం అవుతాయి. ఇది అంతా పూర్వ పాండిత్య కవితా వైభవానికి పరాకాష్ట అని చెప్పవచ్*

**ఉపయుక్త గ్రంథ సూచి:**


1. కవితా సుధా లహరి - తురిమెళ్ళ రాధాకృష్ణమూర్తి.
2. శంకరాభరణం - ఉగాది కవి సమ్మేళనం.
3. జోగులాంబ గద్వాల జిల్లా ద్వాదశ పుణ్యక్షేత్రాలు - పద్య సంకలనం.
4. శంకరాభరణం సమస్య పూరణములు.
5. శత సమస్య పూరణములు - తురిమెళ్ళ రాధాకృష్ణమూర్తి.
6. సమస్య పూరణ పంచశతి - తురిమెళ్ళ రాధాకృష్ణమూర్తి.
7. కవితా లహరి - ఊర ఈశ్వర్ రెడ్డి.
8. గద్వాల సంస్థానం విద్యుత్ కవుల మధ్య రత్నాలు - చాటు పద్యాలు.
9. హనుమచ్ఛతకము - తురిమెళ్ళ రాధాకృష్ణమూర్తి.
10. ముక్తి పథం - జీవ శతకం - ఊర ఈశ్వర్ రెడ్డి.
11. చెన్నకేశవ శతకం - ఊర ఈశ్వర్ రెడ్డి.
12. వెంకటేశ ద్విశతి - ఊర ఈశ్వర్ రెడ్డి......*మరియు తదితర శతకములు.*


**Copyright & License:**

© Authors retain the copyright of this article. This work is published under the Creative Commons Attribution 4.0 International License (CC BY 4.0), permitting unrestricted use, distribution, and reproduction in any medium, provided the original work is properly cited.